www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 28 ఫిబ్రవరి 2023



గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తిచేయండి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గృహనిర్మాణాల వేగవంతానికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం గృహనిర్మాణ శాఖ పురోగతిపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, హౌసింగ్ పిడి పద్మనాభంలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హౌసింగ్ ఈఈలు, డీఈలు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గహనిర్మాణాల వేగవంతా నికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని అన్నారు. గహనిర్మాణ పనుల వేగవంతా నికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని దీంతోపాటు నిర్మాణసామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలన న్నారు. స్టేజి కన్వర్షన్ జరిగేలా ఈకార్యక్ర మానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఏకగ్రీవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీగా సిపాయి సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గం, రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నందలి చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈనెల 16న నోటిఫికేషన్ విడుదల చేయడమైనది. 23న వైఎస్సార్సీపీ అభ్యర్థిగా సిపాయి సుబ్రమణ్యం నాలుగు సెట్లు నామినేషన్లు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా సి.ధనంజేయులు రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. అభ్యర్థులు నామినేషన్లు ఈనెల 24న పరిశీలించగా అందులో ఇండిపెండెంట్ అభ్యర్థి సి.ధనంజేయులు నామినేషన్లు సాంకేతిక లోపం ఉండడంతో తిరస్కరించబడినందున వైఎస్సార్సీపీ అభ్యర్థి సిపాయి సుబ్రహ్మణ్యం ఏకగ్రీవం ఎన్నికైనట్లు ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వుల మేరకు సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బి.శ్రీధర్, రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ డిక్లరేషన్ ఫారం అందజేశారు.



డిక్లరేషన్ అందుకుంటున్న సిపాయి సుబ్రహ్మణ్యం



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్ అరుణ

'స్పందన'లో 5 వినతులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో 5 వినతులు అందినట్లు నగర కమిషనర్ డాక్టర జె.అరుణ తెలిపారు. 'స్పందన' కార్యక్రమంలో భాగంగా కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగర ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో అందిన వినతులను సకాలంలో క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3 టౌన్ ప్లానింగ్-2, ప్రజారోగ్య విభాగం-1 చొప్పున వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపసంహరణ ప్రక్రియ పూర్తి


- ఉపాధ్యాయ ఎంఎల్‌సి బరిలో 8 మంది
- పట్టభద్రుల బరిలో 22 మంది

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి అయ్యింది. పట్ట భద్రులకు సంబంధించి 23 నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం స్వతంత్ర అభ్యర్థి తిరుపతి జిల్లా కోట మండలానికి హేమసుష్మిత పెర్నటి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. 23 నామినేషన్లలో ఒక్కరు ఉపసంహరించుకోవడంతో పట్టభద్రుల ఎంఎల్‌సి బరిలో 22మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి ఎనిమిది మంది నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం ఒక్క అభ్యర్థి కూడా ఉపాధ్యాయ ఎంఎల్‌సి బరి నుంచి నామినేషన్ ఉపసంహరించుకోకపోవడంతో నామినేషన్లు దాఖలు చేసిన ఎనిమిది మంది అభ్యర్థులు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి బరిలో నిలిచారు.

పట్టభద్రుల బరిలో అభ్యర్థులు వీరే...

ప్రకాశం జిల్లా కనిగిరి మండలాని మీగడ వెంకటేశ్వరరెడ్డి, (ఇండిపెండెంట్) నెల్లూరు జిల్లాకు చెందిన కంచర్ల శ్రీకాంత్ చౌదరి (టిడిపి), బాపట్ల జిల్లా నీలం సామ్యూల్ మోసెస్ (ఇండిపెండెంట్), ప్రకాశం జిల్లా కిరణ్ దాసరన్న మట్టె గుంట (ఇండిపెండెంట్), ప్రకాశం జిల్లా మాదసి జాలారావు (ఇండిపెండెంట్), ప్రకాశం జిల్లా భాస్కరరావు కమ్మిశెట్టి (ఇండిపెండెంట్), తిరుపతి జిల్లా వాకాడు మండలం బొట్టికాయల చంద్రశేఖర్ (ఇండిపెండెంట్), తిరుపతి జిల్లా నాయుడుపేట సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, తరపున ఎస్.జగదీశ్వర నాయుడు నామినేషన్ దాఖలు చేశారు. (బిజెపి) తిరుపతి జిల్లా కోట మండలం శ్యాం ప్రసాద్‌రెడ్డి పేర్నాటి, (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ) నెల్లూరు జిల్లా కందుకూరుకు అలివినేని సరిత (ఇండిపెండెంట్) చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలాని పల్లిపట్టు అభినవ్‌విష్ణు (ఇండిపెండెంట్) ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలానికి పాలంకరెడ్డి (ఇండిపెండెంట్), ప్రకాశంజిల్లా మద్దిపాదు గుల్లపల్లి వీరభద్రాచారి, (ఇండిపెండెంట్) తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట దొడ్ల శ్రీహరి (ఇండిపెండెంట్), చిత్తూరు జిల్లా గంగవరం మండలాని పూసలరావి (ఇండిపెండెంట్), నెల్లూరు జిల్లా టంగుటూరు అంకయ్య చౌదరి మక్కెన (ఇండిపెండెంట్), నెల్లూరు జిల్లా అల్లురు మండలానికి చెందిన నక్కా దినేష్ (ఇండిపెండెంట్), తిరుపతికి చెందిన కరుణానిధి చిరిపిరెడ్డి (ఇండిపెండెంట్), ప్రకాశం జిల్లా మర్రి పూడి మండలాని కొమ్ము యోహాను (ఇండిపెండెంట్), తిరుపతి జిల్లా వాకాడు జైపాల్ అప్పం గారి (ఇండిపెండెంట్) చిత్తూరు జిల్లా బంగారు పాలెం మండలం బుస్సా రాజేంద్ర (ఇండిపెండెంట్) నెల్లూరు జిల్లా పొదలకూరు మండలాని మహేందర్ రెడ్డి నంద్యాల (ఇండిపెండెంట్) పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల బరిలో నిలిచారు.



ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థులుగా..

నెల్లూరుకు చెందిన బాబురెడ్డి పొక్కిరెడ్డి, చిత్తూరుకు చెందిన గుర్రం శ్రీరామ మూర్తి, నెల్లూరు జిల్లాకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి పర్వతరెడ్డి, నెల్లూరు జిల్లాకు చెందిన ప్రవీణా పర్వతరెడ్డి, నెల్లూరు జిల్లా కావలికి చెందిన కుట్టు బోయిన బ్రహ్మానందం, అన్నమయ్య జిల్లా కలికిరి మండలానికి చెందిన ధనుంజయ శివయోగి, నెల్లూరు జిల్లా వింజామురు మండలానికి చెందిన చిన్న రమణరెడ్డి లక్కు, నెల్లూరు జిల్లా వింజామురు మండలానికి చెందిన అనసూయమ్మ లక్కు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచారు.

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా రాజశేఖర్, ముత్యాల రెడ్డి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి:



తిరుపతి జిల్లా యూటీఎఫ్ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణంలోని ఎస్ఎస్ కన్వె న్షన్ హాలులో ఆదివారం యూటీఎఫ్ తిరుపతి జిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశా లు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు సమక్షంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా కే.శేఖర్, అధ్యక్షుడిగా జిజే.రాజశేఖర్, సహాధ్యక్షులుగా కెఎస్‌బి. సూర్యప్రకాష్, కె.శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా కె.ముత్యాల రెడ్డి, కోశాధికారిగా పి.రమేష్ నాయుడును ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శులుగా దండు రామ చంద్రయ్య, బండి మధుసూదన్‌రెడ్డి, ఎన్.శేఖర్, జి.శ్రీనివాసులు, ఏ.పద్మజ, ఏ.హరిబాబు, ఐ.మస్తానయ్య, జి.సుధీర్, కె.ప్రభాకర్, ఎం.కుమారస్వామి, డి.నిర్మల, కె.మోహన్ బాబు, సి.సురేష్‌లను ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర కౌన్సిలర్లుగా కే.ముత్యాల రెడ్డి, జిజే.రాజశేఖర్, రామమూర్తి రాజు, బి.రమేష్, పి.వాసుదేవరావు, కె.ఉదయకుమార్, ఎం.జయంతి, విజయశ్రీ, జిల్లా ఆడిట్‌కమిటీ కన్వీనర్‌గా వెంకటకష్ణ తదితరులను ఎన్నుకున్నారు. యుటిఎఫ్ లక్ష్యాల కోసం నూతన కమిటీ పాటుపడాలని రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

కులం పేరుతో దూషించిన కార్యదర్శిపై తీసుకోవాలి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మహిళా సర్పంచ్‌ని కులంపేరుతో దూషించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బాధిత సర్పంచ్ బంగారమ్మతో కలిసి డీఎస్పీ శ్రీనివాసమూర్తికి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కామినేనిపల్లి పంచాయతీ మహిళ సర్పంచ్ బంగారమ్మను పంచాయతీ కార్యదర్శి గిరి గత కొంతకాలంగా వివిధ రకాలుగా అవమానకరంగా కులం పేరుతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై చిత్తూరు డిఎస్పీ సానుకూలంగా స్పందించి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని స్థానిక ఎస్సైకు తెలియజేశారన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో దళిత ఎమ్మెల్యే ఉండి కూడా ఇలా దళిత సర్పంచ్‌ని కామినేనిపల్లి పంచాయతీ కార్యదర్శి కులంపేరుతో దూషించడం బాధాకరమన్నారు. ఇదేవిధంగా చాలామంది దళిత ప్రజాప్రతినిధులు అగ్రకులాల వారిచే ఈరకాల వేధింపులు అవమానాలకు గురి అవుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం ద్వారా దళిత ప్రజాప్రతినిధులకు దళితులకు వారి హక్కులకు భంగం కలిగిస్తే ఊరుకోబోమన్నారు. మహిళ సర్పంచ్ బంగారమ్మ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి గిరి తనను కులం పేరుతో దూషించారని, దీనిపై డిఎస్పికి ఫిర్యాదు చేసామని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. తనను వేధిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ ధర్మ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలు చేయడం కోడ్ ఉల్లంఘనే..

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం ఎన్నికల కోడ్ ఉల్లఘించడమే అని వాటిని వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అధికార పార్టీ రకరకాల ప్రలోభాలకు గురిచేయడానికి ఉపాధ్యాయులతోనూ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగస్తులతోనూ ఎన్నికలకు పని చేయించుకోవడానికి రకరకాల పద్ధతుల్లో సమీక్షలు పేరుతో సమావేశాలు నిర్వహించడం సరైనది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్నందున ఇలాంటి సమావేశాలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల అధికారులు వెంటనే ఇలాంటి సమావేశాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇతర పనులకు ఉపయోగించకూడదని స్పష్టంగా ఆదేశాలిస్తున్న శాసనసభ్యులు మాత్రం ఎలా సమావేశాలు పెడతారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం వారి శాసనసభ్యులు వాటిని ఎందుకు మాట్లాడరని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై దష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఎన్నికలకు కూడా ఉపాధ్యాయులని పక్కన పెట్టిన ప్రభుత్వం మరి ఇప్పుడు ఉపాధ్యాయులను ఎలా ఉపయోగించుకుంటారని ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనకు విర్ధుంగా అధికార పార్టీ నిర్వహించ తలపెట్టిన సమావేశాలను రద్దు చేయకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ

సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్‌కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజలకు మరింత సులభతరంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించేందుకు అధికారులు కషిచేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ ఆదేశించారు. సోమవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో జనన, మరణ, వివాహ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల జారీ అంశాలపై నగరపాలక సంస్థ, పంచాయతీరాజ్, జిల్లా రిజిస్ట్రార్ శాఖల అధికారులు, ఉద్యోగులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ... సాంకేతికంగా అభివద్ధి సాధిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజలు జనన, మరణ, వివాహ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులను తొలగిస్తూ ధ్రువపత్రాలను ఆన్లైన్ పోర్టల్ ద్వారా సులభంగా పొందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో చట్టానికి లోబడి వ్యవహరించాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింతగా చేపట్టాలన్నారు. ప్రతిఒక్క వివాహాన్ని చట్టప్రకారం రిజిస్ట్రేషన్ చేయించేలా చూడాలన్నారు. ఈసందర్భంగా నగరపాలక కార్యాలయంలో జరిగే జనన, మరణ ధ్రువపత్రాల జారీ విధానాన్ని, రికార్డులను పరిశీలించారు. ధ్రువ పత్రాల జారీ విషయంలో ఎదురయ్యే సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనన, మరణ ధ్రువపత్రాలను ప్రజలకు సులభంగా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని నగర కమిషనర్ అరుణ సీనియర్ సివిల్ జడ్జికి వివరించారు. సమావేశంలో పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్ శాఖల పరిధిలో జరుగుతున్న ధ్రువపత్రాల జారీ అంశాలపై డీపీవో లక్ష్మి, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావులు వివరించారు. ఈసమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మి, ఎసీపీ రామకష్ణుడు, ఏఎస్వో నరసింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

వైసీపీతో అన్ని వర్గాలకు లబ్ది: నారాయణస్వామి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది చేకూరినట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. గంగాధర నెల్లూరు మండలం సిద్దేశ్వర కొండ కళ్యాణ మండపంలో సోమవారం మధ్యాహ్నం సచివాలయం కన్వీనర్లు , గహసారథులు, వాలంటీర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలతో సచివాలయంలో గహసారథులు, వాలంటీర్లతో కలిసి లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి వారి అభిప్రాయాన్ని కనుక్కున్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరాలని కోరారు. నియోజవర్గంలో కొన్ని చోట్ల అభివద్ధి పనులు చేసి శిలాఫలకం ఆవిష్కరిస్తే టిడిపి నేతలు వాటిని చూసి ఓర్వలేక రాక్షస మనస్తత్వంతో ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో జన్మభూమి కమిటీ సభ్యుల పేరుతో దోచుకుని తిన్నారని, అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక వాలంటీర్లను ఏర్పాటు చేసి వారిని ప్రజలకు అందుబాటులో ఉంచి సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చిన్నమ్మ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ సురేందర్ రెడ్డి, బుక్కాపట్నం సర్పంచ్ ముని రాజారెడ్డి, మాజీ సర్పంచ్ గుణశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బ్రహ్మ తేజ, నేతలు బాబు నాయుడు, హేమచంద్ర రెడ్డి, శంకర్ మొదలి, సుధాకర్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, పట్టాభి రెడ్డి, మోసెస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

జగన్‌రెడ్డిది లంచగొండి ప్రభుత్వం

తొండవాడలో నారా లోకేష్

సమస్యలను ఏకరువు పెట్టిన మీసేవ మిత్రులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: చంద్రగిరి మండలం శివగిరి విడిది కేంద్రం నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రను 29వ రోజు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించారు. తొండవాడలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మీసేవ మిత్రులు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా వారి సమస్యలను లోకేష్‌కు తెలిపారు. ప్రభుత్వపథకాలను ప్రజలకు అందించడంలో నాణ్యమైన, మెరుగైన సేవలందించేందుకు వారి వంతు కషిచేస్తున్నట్లు తెలిపారు. ఫలితంగా గత ప్రభుత్వంలో తమకు ఎన్నో అవార్డులు వచ్చాయని, రాష్ట్రంలో తాము అందించిన సేవలను మోడల్‌గా తీసుకొని తమిళనాడులో ఈ-సేవ, కర్నాటకలో బెంగుళూరు ప్లస్ పేరుతో మీసేవ విధానాన్ని అమలులోకి తెచ్చారని తెలిపారు. అయితే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మీసేవలను పూర్తిగా చంపేసిందని, ప్రజలను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకునే విధానానికి తెరలేపుతోందని అన్నారు. దీనివల్ల ప్రజలు ఇబ్బందుల పాలుకావడమేగాక వివిధ పత్రాల కోసం లంచాలు సమర్పించుకుంటే కానీ పని జరగని పరిస్థితులు నెలకొన్నాయని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీసేవ విధానాన్ని సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలందించేలా కషిచేయాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే ఒక లంచగొండి ప్రభుత్వమని, ఆన్‌లైన్ విధానం ద్వారా తమ ఆటలు సాగవనే ఉద్దేశంతో మీసేవలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక, మద్యం అమ్మకాల్లో నగదు చెల్లింపుల విధానం ద్వారా వేలకోట్ల రూపాయల దోపిడీకి తెరలేపారని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు ప్రజలను అడ్డంగా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మీసేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడంతోపాటు వేలాది నిరుద్యోగులకు ఉపాధి కల్పించామని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీసేలను మరింత పటిష్టం చేసి పథకాల అమలు, వివిధరకాల సర్టిఫికేట్ల జారీలో జాప్యాన్ని నివారిస్తామని పేర్కొన్నారు. 28వ రోజు ఆదివారం 13.2 కిలోమీటర్లు నడిచారు. మొత్తంగా ఇప్పటి వరకు 367.2 కిలోమీటర్లు నడిచారు. సోమవారం ఉదయం 8 గంటలకు శివగిరి విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. 9.15 గంటలకు శానంబట్ల గ్రామంలో స్థానికులతో మాటామంతీ నిర్వహించారు. అనంతరం 10.20 గంటలకు పిచ్చినాయుడుపల్లిలో ఎస్సీ సామాజిక వర్గీయులతో సమావేశమై వారిలో మాట్లాడారు. 10.45 గంటలకు తొండవాడ బహిరంగసభలో మాట్లాడారు. 11.45 గంటలకు తొండవాడలో భోజన విరామం తీసుకున్నారు. అనంతరం 12.45 గంటలకు భోజనవిరామ ప్రాంతంలో స్థానికనేతలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. సాయంత్రం 3 గంటలకు తొండవాడ నుంచి పాదయాత్ర కొనసాగించారు. 4.30గంటలకు చంద్రగిరి టవర్‌క్లాక్ జంక్షన్‌లో స్థానికులతో మాటామంతీ, 5.05 గంటలకు చంద్రగిరి నూర్ జంక్షన్‌లో స్థానికులతో భేటీ అయ్యారు. 6.55 గంటలకు ఇత్తెపల్లిలో స్థానికులతో మాట్లాడారు. 7.45 గంటలకు మామందూరు విడిది కేంద్రంలో బస చేశారు.



టీ అంగడిలో టీ తాగుతున్న లోకేష్

పోలీస్ మృతుల కుటుంబాలను ఆదుకుంటాం: ఎస్పి



పోలీస్ మృతులకు కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పీ రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇటీవల విధి నిర్వహణలో మృతిచెందిన పోలీస్ కుటుంబాలను జిల్లా ఎస్పి రిషాంత్‌రెడ్డి పోలీస్ సంక్షేమనిధి నుంచి ఆర్థికసాయం అందించారు. రమేష్ సతీమణి లతకు కార్పస్ ఫండ్ నుండీ లక్ష రూపాయలు, రాజామణి సతిమణి ద్రాక్షాయనికి రూ.20,65,000ల చెక్కులను జిల్లా ఎస్పి రిషాంత్‌రెడ్డి సోమవారం పోలీస్ అతిథి గృహంలో అందజేశారు. విధి నిర్వహణలో మృతిచెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక స్పందన



స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయరాదని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదార్లు నేరుగా ఎస్పి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి. జగదీష్, కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదుదారులకి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయి.

శ్రీపద్మావతి చిన్న పిల్లల

హృదయాలయానికి అరుదైన రికార్డ్

నెల రోజుల్లో విజయవంతంగా రెండో గుండె మార్పిడి శస్త్ర చికిత్స

13 నెలల పాపకు ప్రాణం పోసిన వైద్య బృందం

అభినందించిన టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ :

శ్రీపద్మావతి చిన్న పిల్లల హదయాలయం (చిన్న పిల్లల గుండె ఆసుపత్రి) వైద్యులు నెల రోజుల వ్యవధిలో రెండవ గుండె మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి అరుదైన రికార్డు సష్టించారు. పక్కా ప్రణాళికతో గ్రీన్ చానల్ కూడా లేకుండా చెన్నైలో బ్రెయిన్ డెడ్ అయిన రెండు సంవత్సరాల బాలుడి గుండెను సేకరించి తిరుపతికి తీసుకుని వచ్చి 13 నెలల పాపకు ప్రాణం పోశారు. ఈమేరకు ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన 13 నెలల పాపకు గుండె తీవ్రంగా దెబ్బతినింది. తల్లిదండ్రులు ఆ పాపను విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించారు. పాపకు గుండె మార్చాల్సి ఉందని, తిరుపతిలో టీటీడీకి చెందిన శ్రీపద్మావతి చిన్న పిల్లల గుండె ఆసుపత్రికి వెళ్ళాలని డాక్టర్లు సూచించారు. మూడు నెలల క్రితం తల్లిదండ్రులు ఆ పాపను ఆసుపత్రికి తీసుకుని వచ్చి అడ్మిట్ చేశారు. పాపకు సరిపోయే గుండె కోసం వైద్యులు జీవన్ దాన్‌లో రిజిస్టర్ చేశారు. మందులతో పాప ఆరోగ్యం కాపాడుతూ వచ్చారు. చెన్నైలోని ఎంజిఎం ఆసుపత్రిలో రెండేళ్ళ బాబుకు బ్రెయిన్ డెడ్ అయ్యిందని, గుండె దానం చేస్తారనే విషయం ఆదివారం శ్రీపద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డికి తెలిసింది. ఎపి జీవన్‌దాన్ సంస్థ, చిన్నపిల్లల గుండె చికిత్సల నిపుణులు డాక్టర్ గణపతి బందాన్ని ఆయన సమన్వయం చేసుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మాచర్లలోని పాప తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో రాత్రి 10గంటలకు వారు ఆసుపత్రికి చేరుకున్నారు. రాత్రి 10.30గంటలకు పాపకు అవసరమైన పరీక్షలు, కోవిడ్ పరీక్ష కూడా చేసి గుండె మార్పిడి చేయొచ్చని నిర్ధారించుకున్నారు. టీటీడీ సహకారంతో అంబులెన్స్, మరో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసుకుని వైద్య బందం రాత్రికే చెన్నై చేరుకుంది. గ్రీన్ చానల్ అవసరం లేకుండా 2గంటల 15నిముషాల్లో గుండెను తిరుపతి ఆసుపత్రికి తీసుకుని వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారు. నిముషం కూడా ఆలస్యం చేయకుండా తెల్లవారుజామున 3 గంటలకు గుండెను తిరుపతి ఆసుపత్రికి తెచ్చారు. 45 నిముషాల్లో మెడికల్ ప్రొసీజర్స్ పూర్తిచేసి డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ గణపతి నేతత్వంలోని వైద్యబందం ఉదయం 4.30 గంటలకు గుండె మార్పిడి శస్త్రచికిత్స ప్రారంభించి ఉదయం 9.30 గంటలకు విజయవంతంగా పూర్తి చేసింది. రూ.30లక్షల ఖర్చయ్యే ఈ శస్త్ర చికిత్స టీటీడీ ప్రాణదానం, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకాల కింద పూర్తి ఉచితంగా చేశామని ఈవో తెలిపారు.

గ్రీన్ అంబాసిడర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలోని భారత కమ్యూనిస్టు పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మార్కొండయ్య ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో ఆఫీస్ ముందు మండల స్వచ్ఛభారత కార్మికులు(గ్రీన్ అంబాసిడర్స్) పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ జీవో ప్రకారం రూ.10 వేలు జీతం పెంచి ఇవ్వాలని ధర్నా నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మార్చి రెండవ తేదీన విజయవాడలో జరిగే జగనన్న ఇళ్లకు ప్రస్తుతం ఇస్తున్న రూ. లక్షా ఎనభై వేలు చాలదని దానిని రూ.5 లక్షలకు పెంచి ఇవ్వాలని కోరుతూ ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కావున ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ధర్నాలో మండల కార్యదర్శి ఏ కష్ణయ్య, సి మోసెస్, మండల అధ్యక్షులు మురళి, కార్మికులు దుర్గన్, మునస్వామి, సుబ్బయ్య, నాగరత్నం, కుప్పమ్మ, బాలాజీ, మూర్తి, కష్ణమూర్తి పాల్గొన్నారు.

1న కుతూహలమ్మ కర్మక్రియలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని వింజం పంచాయతీ వి.లక్ష్మిరెడ్డిపల్లి దళితవాడలో మార్చి 1వ తేదీ మాజీ మంత్రి కుతూహలమ్మ కర్మక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు సోమవారం పేర్కొన్నారు. కాగా ఈనెల 15న తిరుపతిలో కుతూహలమ్మ మరణించగా, వారి సొంత ఊరైన వి.లక్ష్మిరెడ్డిపల్లి దళితవాడకు తరలించి 16వ తేదీన ఆమె భౌతికకాయానికి వారి కుమారుడు హరికష్ణ అంత్యక్రియలు నిర్వహించిన విషయం తెలిసిందే.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: మండలంలో ప్రకతి వ్యవసాయ పంటలు సాగుచేస్తే అధిక దిగుబడి సాధించవచ్చునని జీవ వైద్య అధికారి ప్రతాప్ అన్నారు. సోమవారం సేంద్రియ, పచ్చరొట్ట పంటలు విత్తుకొన తర్వాత ప్రధాన పంటలు సాగుచేయడం వలన జీవ వైవిద్యం, కర్బనం రైతుకి ఉచితంగా అవగాహన సదస్సును మండల కేంద్రంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకతి వ్యవసాయంతో రైతులకు ఖర్చు తగ్గి మంచి దిగుబడి సాధించవచ్చని, తద్వారా రైతుకు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. అనంతరం ప్రకతి వ్యవసాయంపై పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మోహన్, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు



ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దకే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీరంగరాజపురం వైద్యాధికారి డాక్టర్ పల్లవి అన్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని చొక్కామడుగు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వద్ధులకు వైద్య సేవలు అందించారు. అలాగే బాలింతలకు, వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నడవలేని వద్ధులు, వికలాంగులకు వైద్య సేవలు అందించడానికే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పూర్తిస్థాయిలో ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకున్నప్పుడే డాక్టర్లకు సంతృప్తి కలుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.8.33 లక్షలు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని స్వయంభుగా వెలిసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో 11 రోజుల హుండీ ఆదాయం రూ.8,33,852 లు వచ్చినట్టు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుమన ప్రియ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆలయంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలో భక్తులు మొగిలీశ్వర స్వామికి సమర్పించిన నగదు రూ.8,33,852 లు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపార ధర్మకర్త విజయ్ కుమార్, ఆలయ కార్య నిర్వహణాధికారి ముని రాజులు, ఆలయ సిబ్బంది కుమార్, మధు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చేపల చెరువుల వేలం



ప్రజాశక్తి-సోమల: మండలంలోని పేటూరు, అన్నెమ్మ గారి పల్లి, పెద్ద ఉప్పరపల్లి పంచాయతీలలోని చేపల చెరువుల వేలం సోమవారం ఆయా సచివాలయాలలో నిర్వహించారు. పెద్ద ఉప్పరపల్లికి చెందిన ఎల్లయ్య చెరువు రూ.12,650 లకు వేలం దక్కించుకున్నారు. అన్నెమ్మ గారి పల్లె పంచాయతీలోని ధోని మాకుల చెరువు రూ.16,150, గడ్డమాను ఒడ్డు రూ.4,600, నాగమ్మ చెరువు రూ.7,500, ఎగువ చెరువు రూ.1,900, పేటూరు పంచాయతీలోని కొత్తచెరువు రూ.2,500, కనిగల చెరువు రూ.2,300, రెడ్డి చెరువు ఒడ్డు రూ.3, 300, వెంకటప్ప చెరువు రూ.3,700 లకు వేలంలో దక్కించుకున్నట్లు ఈవోఆర్డీ గఫూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా అభివృద్ధి పనులు

- అభివృద్ధి పథంలో వి.కోట గ్రామపంచాయతీ
- సర్పంచ్ పిఎన్ లక్ష్మి

ప్రజాశక్తి-వి.కోట: మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన వి.కోటను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన శాయశక్తులా కృషి చేసి, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా అభివద్ధి పనులను చేయాలన్న పట్టుదలతో ముందుకు వెళ్తున్నట్లు సర్పంచ్ పిఎన్ లక్ష్మి తెలిపారు. వి.కోట గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసి రెండేళ్లు పూర్తైన తరుణంలో తనయుడు రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు సహకారంతో రాబోవు రోజుల్లో పక్కా ప్రణాళికలతో రాష్ట్రంలో ఆదర్శ గ్రామపంచాయతీగా వి.కోటను నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు.



వైసీపీ అధికారంతో వి.కోటలో పాగా..

తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటలాంటి వి.కోట గ్రామపంచాయతీలో దశాబ్దకాలంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధాల తన సొంత నిధులతో సహాయ సహకారాలు అందించేవారు. ఈ క్రమంలో 2020లో వి.కోట పంచాయతీ జనరల్ మహిళకు కేటాయించడంతో స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ సహకారంతో 4 వేల ఓట్లకు పైగా మెజార్టీతో పిఎన్ లక్ష్మి ఎన్నికయ్యారు.

నేతల సహకారంతో అభివృద్ధి సాకారం

పరిపాలనలో తమ మార్కు ఉండాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్పందన రిజిష్టర్ ఏర్పాటు చేసి, అందులో నమోదైన సమస్యలను 24 గంటల్లో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. పంచాయతీ పరిధిలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుపరచడం, వీధి దీపాల ఏర్పాటు తదితరాలపై సిబ్బందిని అప్రమత్తం చేశారు. వీటితోపాటు గ్రామపంచాయతీ అందించే ధ్రువపత్రాలు, బిల్డింగ్ అప్రూవల్, తదితరాల్లో అవినీతికి తావు లేకుండా కార్యాలయాల చుట్టూ తిరిగే వ్యవస్థకు స్వస్తి పలికేలా చర్యలు తీసుకున్నారు. త్రాగునీటి సరఫరా పైపులను మార్చి సమస్యలు తలెత్తకుండా సమస్యలను పరిష్కరించారు. సిబ్బంది జీతభత్యాలలో ఆలస్యం లేకుండా సక్రమంగా చెల్లిస్తూ జిల్లాలో ఆదర్శంగా నిలిచినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థలో పంచాయతీ పరిధిలోని 5 సచివాలయాల్లో ప్రతినెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాలంటీర్‌కు రూ.2 వేలు ప్రోత్సాహకాన్ని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

మీ ఊరు, మీ సర్పంచ్

పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి 24 గంటల్లో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు " మీ ఊరు - మీ సర్పంచ్" కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. బసాపురం సమీపంలోని హిందూ స్మశాన వాటికను ఆధునీకరించి దాదాపు రూ.7 లక్షలతో సిమెంట్ రోడ్లు, స్త్రీ, పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు శివుని విగ్రహం నెలకొల్పటంతోపాటు మౌలిక వసతులు కల్పించామన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ అనుమతులతో ప్రతి గ్రామ కూడళ్లలో హైమాక్స్ లైట్లు అమర్చినట్లు తెలిపారు. కెజిఎఫ్ బస్టాండ్‌తో పాటు సెంటర్ బస్టాండ్ వద్ద 52 గదులను గ్రామపంచాయతీ నిధులతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించారు. వీటికి అనుసంధానంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు సహకారంతో సిమెంట్ రోడ్లు వేసి వ్యాపారులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తెచ్చామన్నారు. వైయస్సార్ కూడలిలో ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని ఆధునీకరించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో నూతన సచివాలయ భవనాలు నిర్మించి ప్రజలకు పాలనను చేరువు చేశామన్నారు. స్థానిక శాసనసభ్యులు వెంకటేగౌడ సహకారంతో సుమారు రూ.కోటి వ్యయంతో అవసరమైన ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, త్రాగునీటి పైపుల పొడిగింపు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. రాబోయే కాలంలో వి.కోటలోని కూరగాయల మార్కెట్, మటన్ మార్కెట్లను మినీమార్కెట్‌గా ఆధునీకరించనున్నట్లు వారు తెలిపారు. కుప్పం రోడ్డులోని 1.5 ఎకరాల ప్రభుత్వ భూమిలో పార్కు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.

నేటి గృహసారథులే రేపటి విజయ సారధులు

డిప్యూటీ సీఎం నారాయణ స్వామి



ప్రజాశక్తి-కార్వేటినగరం: నేటి గహ సారథులే రేపటి వెసీపీ విజయ సారధులని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం హిందూ-ముస్లీం కళ్యాణమండపంలో గహసారథులు, సచివాలయ కన్వీనర్లకు స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, ఎంపీపీ లతబాలాజి ల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీకి లేనంత పటిష్టమైన వ్యవస్థ, ప్రజాదరణ జగనన్న ప్రభుత్వానికి ఉందని, మీరందరూ కష్టపడి పని చేస్తే రానున్న ఎన్నికల్లో మనకు విజయం సునాయసమేనన్నారు. వైసీపీది సుదీర్ఘ ప్రయాణమని, పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. గహసారథులు తమ పరిధిలోని 50 ఇళ్లలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలను అభివద్ధి చేసిన ఘనత జగన్నదేనని ఆదే విధంగా 2019 ఎన్నికల్లో వచ్చిన స్థానాల కన్నా 175కు 175 సాధించేలా ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, ముస్లిం మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హమీద్ ఖాన్, వైస్ ఎంపీపీలు కార్తీక్ రెడ్డి, మణెమ్మ, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాల పాలిట దేవుడు జగనన్న

కార్వేటినగరం: బాధిత కుటుంబాల పాలిట రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేవుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి అన్నారు. పద్మసరస్సు ఎస్టీ కాలనీ రోడ్డు ప్రమాదంలో మతి చెందిన సునీత, గాయపడిన ఉదయ్ కిరణ్ కుటుంబాలకు సిఎం సహనిధి కింద రూ.7.50 లక్షల చెక్కును సోమవారం బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగినా పట్టించుకోలేదన్నారు. బడుగు, బలహీన వర్గాల కష్టాలు తెలిసిన సీఎం జగనన్న అని, ప్రమాదం జరిగిన విషయాన్ని చెప్పడంతో వెంటనే సీఎం స్పందించి మతి చెందిన సునీత కుటుంబానికి రూ.5 లక్షలు, గాయపడిన ఉదయ్ కిరణ్ కుటుంబానికి రూ.2.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో జగనన్న బాధిత కుటుంబాల పాలిట దేవుడై నిలిచారని అన్నారు. పేదలకు అండగా నిలుస్తూ, అక్క,చెల్లెమ్మలకు తోబుట్టువైన జగనన్నకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లతాబలాజి, మండల పార్టీ కన్వీనర్ ధనంజయ వర్మ, వెంకటేష్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీలు ప్రారంభం



ప్రజాశక్తి-నగరి: రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్స్ తరపున నిర్వహించే 66వ అంతర్‌జిల్లాల అండర్ 14 బాల బాలికల కబడ్డీ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక కేవీకే మైదానంలో తిరుపతి డీఈవో శేఖర్, మంత్రి ఆర్కేరోజా సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను 13 జిల్లాల నుంచి బాలబాలికలు 26 టీంలుగా పాల్గొన్నారు. వీరిలో బాలురలో 8 టీంలకు, బాలికల్లో 4 టీంటలకు సోమవారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు హోరాహోరీగా సాగాయి. బాలురలో కర్నూలు పశ్చిమ గోదావరి జట్ల మధ్య పోటీలో కర్నూలు, ప్రకాశం విజయనగరం జట్ల మధ్య జరిగిన పోటీలో ప్రకాశం జిల్లా జట్టు, కష్ణా, గుంటూరు జట్ల మధ్య జరిగిన పోటీలో కష్ణా జిల్లా జట్టు, శ్రీకాకుళం, కడప జట్ల మధ్య జరిగిన పోటీలో శ్రీకాకుళం జట్టు విజేతలుగా నిలిచాయి. బాలికల్లో అనంతపూర్, విశాఖపట్నం జట్ల మధ్య జరిగిన పోటీలో అనంతపూర్ జట్టు, కష్ణా, కడపల మధ్య జరిగిన పోటీలో కష్ణా జట్టు విజేతలుగా నిలిచాయి. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకల్ ఎడ్యుకేషన్ భానుమూర్తిరాజు, రాజగోపాల్‌రాజు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు సురేష్‌బాబు, బాబు, వసంతమ్మ, రమ, ప్రధానోపాధ్యాయులు ఎం.సునీత, భాస్కర్ రెడ్డి, పీడీ, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ప్రదర్శన



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అగస్త్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సైన్స్ ప్రదర్శన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సైన్స్ పరికరాల ప్రదర్శన చేసి వాటితో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ డైరెక్టర్ పద్మనాభం, బైరెడ్డిపల్లి ఎంఈఓ సాయి లీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాధయ్య, గౌహార్ సుల్తాన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-బాలాయపల్లి: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయాలని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సచివాలయంలో జేసీఎస్ కన్వీనర్ ఆధ్వర్యంలో గృహసారధులకు సంక్షేమ పథకాల పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని కుటుంబాన్ని సందర్శించి కారణాలను తెలుసుకోవాలని సూచించారు. జేసీఎస్ కన్వీనర్ వెంకట బంగారు ప్రసాద్‌చౌదరి మాట్లా డుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

రాయపేడు పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-కేవీబీపురం: రాయపేడు గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్‌ను సోమవారం ఎంఈవో లక్ష్మీపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల విద్యా నైపుణ్యాన్ని పరిశీలించారు.

అంగన్‌వాడీ కేంద్రంలోనే చిన్నారుల భవిత

ప్రజాశక్తి-బాలాయపల్లి: అంగన్‌వాడీ కేంద్రంలోనే చిన్నారుల భవిత ఉందని.. ఆటపాటలతో మెరుగైన విద్యను అందిస్తున్నామని అంగన్‌వాడీ సూపర్ వైజర్ రాజేశ్వరి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయవాలన్నారు. కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిక: కల్లివెట్టు పాఠశాలలో 28వ తేదీన మంగళవారం సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం సైన్సు అక్షర ఆకృతిలో ప్రదర్శనలు చేపట్టారు.

హుండీ వస్త్రాల వితరణ

ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరు పద్మావతీ ఆలయానికి చెన్నైకు చెందిన దాత రంగాచారి 24 హుండీ వస్త్రాలను సమర్పించారు. దాత సమర్పించిన హుండీ వస్త్రాలను ఏఈవో ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరిరావు, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్వీకరించారు. దాతకు అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎంఎస్‌పీ కోకన్వీనర్‌గా సుధాకర్

ప్రజాశక్తి-సత్యవేడు: ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎంఎస్‌పీ కో కన్వీనర్‌గా నరేంద్ర బాబు సూచనల మేరకు ఐతం సుధాకర్‌ను నియమించారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగస్వాములను చేసి నియోజకవర్గంలోని మాదిగలను చైతన్య పరచి అభివద్ధికి కృషి చేయాలని నరేంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర, చిన్న రాఘవయ్య, గౌరీ భాస్కర్, సాయి, వెంకటరమణ, జానకిరామన్, వెంకటేష్, నరేష్ , కోటి, జనార్దన్, దొరబాబు, అయ్యప్ప, సుధాకర్, మాతయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న చిత్తూరు జడ్పీ చైర్మన్


ప్రజాశక్తి-పలమనేరు: స్థానిక బైపాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారుడు కింద పడిపోయిన గంటావూరుకు చెందిన ముస్లిం కుటుంబీకులను, చిత్తూరు జడ్పీ ఛైర్మన్ జి.శ్రీనివాసులు తన వాహనంలో ఎక్కించుకుని గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకొనివెళ్లి వైద్యం చేయించారు. ప్రాణాపాయం లేకుండా కాపాడి మానవత్వం చాటుకున్నారు. తదుపరి వారిని కుటుంబ సభ్యులకు చేర్చారు. ఈ సంఘటనపై పలువురు ప్రజలు, నాయకులు జడ్పీ ఛైర్మన్‌ను ప్రశంసించారు.

బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్లు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: చంద్రగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ యువగలం పాదయాత్ర బహిరంగసభకు పాల్గొనటానికి మండలంలోని అన్ని పంచాయతీల తెలుగుదేశం తమ్ముళ్లు సోమవారం సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు ర్యాలీగా వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్ర మార్పుకు శ్రీకారం చుడుతున్న నారా లోకేష్ బహిరంగ సభకు ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కిషన్ చంద్ జండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. చిరంజీవి రెడ్డి, రమేష్ రెడ్డి, మునిస్వామి, చెంగల్రాయారెడ్డి, మహేన్ యాదవ్, వెంకటేష్, బాబు రెడ్డి, వెంకటాద్రి నాయుడు, గంగయ్య, మునికష్ణ, షణ్ముగం, భాస్కర్, మారేపల్లి మురళి, మల్లికార్జున్, వెంకటరమణారెడ్డి, మధు, మొగిలయ్య, మురగయ్య, జయచంద్ర, పవన్, సునీల్, కుమార్, చిన్నంరెడ్డి, నరసింహారెడ్డి, రామయ్య, ముని గురవయ్య, అయ్యప్ప, పలువురు నాయకులు హాజరయ్యారు.

ఇంటి స్థలాలు మంజూరు...!




ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి గ్రామ పంచాయతీలో నిరుపేదలైన అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్, సర్పంచ్ రాజగోపాల్ తెలిపారు. సోమవారం పంచాయతీలోని అడ్డుగుట్ట సమీపంలోని సుమారు పది ఎకరాల్లో జగనన్న లేఔట్ కు చదును చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు సహకారం కావాలని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇంటి స్థలాలకు సచివాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. దళారులను ఎవ్వరూ నమ్మవద్దని, డబ్బులు ఇచ్చి మోస పోవద్దన్నారు. అలాంటి వారిపై తమకు సమాచారం ఇవ్వాలన్నారు. జడ్పిటిసి నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, వైసిపి మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, తహశీల్దార్ మురళి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా అందించాలి



ప్రజాశక్తి-సోమల: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచికరంగా అందించాలని ఎంఈఓ కేశవ పిళ్ళై కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం ఏ విధంగా వండుతున్నారు, రుచికరంగా ఉందా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



ప్రజాశక్తి-పెళ్లకూరు: స్థానికఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విద్యా వనరుల కేంద్రాన్ని నాయుడుపేట రూరల్ సీఐ వైవీ సోమయ్య, ఎస్సై సీహెచ్ కష్ణారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ ప్రాంతంలో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంఈవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శతాధిక వద్ధురాలు మృతి



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని తంగేళ్లిమిట్ట గ్రామం నలిపిరెడ్డి చిన్నమ రెడ్డి భార్య బండి లక్ష్మమ్మ (104) సోమవారం మతి చెందినట్లు ఆమె కుమారుడు మునిరత్నం రెడ్డి తెలిపారు. మా ఇంటి మొదటితరం ఆడపడుచు (జననం 1919)104 సంవత్సరాలు జీవించినట్లు వారు తెలిపారు. వారి కుటుంబలో పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని హేమశేఖర్ రెడ్డి, బండి పరమేశ్వరరెడ్డి, బండి ప్రభాకర్ రెడ్డిలు అన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి...

ప్రజాశక్తి-నగరి: పుత్తూరు మార్గంలో కైలాసపురం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ పరిధి చింతలపట్టెడకు చెందిన భాస్కర్ (20) అనే విద్యార్థి మతిచెందగా, కార్తీక్ (20) అనే మరో విద్యార్థి తీవ్రగాయాలపాలయ్యాడు. వివరాల మేరకు నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడకు చెందిన భాస్కర్ పుత్తూరు రమణా డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతుండగా, కార్తీక్ సిద్దార్థ కళాశాలలో ఎంబీఏ చదువుతున్నాడు. వీరిద్దరు కలిసి సోమవారం కళాశాలలకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. పుత్తూరుకు వెళ్లే మార్గంలో కైలాసపురం వద్ద ద్విచక్రవాహనానికి కుక్కలు అడ్డుపడటంతో అదుపుతప్పి రోడ్డుపై పడ్డారు. ఈ ప్రమాదంలో భాస్కర్ తలకు తీవ్రగాయమైంది. క్షతగాత్రులను 108 వాహనంలో నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో భాస్కర్ మతిచెందాడు. గాయాలపాలైన కార్తీక్‌ను ఉన్నత వైద్యసేవల నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

మల్లప్ప కొండకు నిప్పు



ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని సంగనపల్లి గ్రామపంచాయతీలోని మల్లప్ప కొండపై గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు రగిలించడంతో సగం కొండ కాలి బూడిదైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది మంటలను అదుపు చేశారు. దీంతో చుట్టు పక్కల గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

పిచ్చికుక్క వీరంగం


ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంలో ఓ పిచ్చికుక్క వీరంగం చేసింది. సోమవారం ఉదయం బజారు వీధిలో ఓ బాలుడిని, రామనగర్‌లో ముగ్గురిని, ఇంద్రనగర్‌లో ఇద్దరిని గాయపరిచింది. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు, స్థానికులు కలిసి వీధి కుక్కను హతమార్చారు. మండల కేంద్రంలో వీధి కుక్కలు ఎక్కువైపోతున్నాయని, వీటిని పశుసంరక్షక కేంద్రానికి తరలించాలని తనకి ప్రజలు కోరారు. కుక్క కాటుకు గాయపడిన క్షతగాత్రులను ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో చికిత్సలు అందించారు.

ట్రాన్స్‌ఫారం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గొల్ల చీమలపల్లి పంచాయతీ పరిధిలో మంజూరైన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారం పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయాలని రైతులు, సర్పంచ్ ఝాన్సీ నాగభూషణ్‌రెడ్డి కలిసి సోమవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తాసిల్దార్ కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ మీకు ఓకే అయిన విద్యుత్ ట్రాన్స్‌ఫారం మీ పంచాయతీ పరిధిలోనే ఏర్పాటు చేసే విధంగా స్థలం పరిశీలించి వెంటనే మంజూరు చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మంజూరు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్ త్వరగా నిర్మించే విధంగా చూడాలని గ్రామ సర్పంచ్ తహశీల్దార్ కుమార్ స్వామికి తెలియపరిచారు. గొల్ల చీమలపల్లి పంచాయతీ సర్పంచ్ ఝాన్సీ నాగభూషణ్ రెడ్డి, పంచాయతీ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

జనసైనికుడికి పవన్ కళ్యాణ్ చేయూత



ప్రజాశక్తి-గుడిపల్లి: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ పిఏసి మెంబర్ హరిప్రసాద్ పర్యవేక్షణలో నియోజకవర్గ నాయకుల సమక్షంలో సోమవారం క్రియాశీలక సభ్యత్వంతో వచ్చిన రూ.11,564/- చెక్కును మండలంలోని కానమనపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు సూర్యకు అందించారు. ఇటీవల కాలంలో అతనికి యాక్సిడెంట్ కావడంతో అతనికి మండల అధ్యక్షులు అమీర్ ఆర్థిక సహాయం అందించారు. జిల్లా నాయ కులు వేణు, మునెప్ప, నియోజకవర్గ నాయకులు హంసగిరి జాన్, గణేష్, భాస్కర్, మంజునాథ్, అరుణ్, బాలాజీ అమల, మణికంఠ, నాగరాజు, వెంకటేశ, మురుగ, జనసైనికులు పాల్గొన్నారు.